

సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 269 పేజీలు: 8 మంగళవారం 11-2-2025 వెల: 5/రూ -



విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606




# 15% వృద్ధి రేటు సాధనే లక్ష్యం

- అగ్రి, అనుబంధ రంగాల్లో వృద్ధికి అవకాశం ఎక్కువ..
- బ్యాంకర్ల సహకారం ఎంతో అవసరం..
- రైతులకు నిమిషాల్లో రుణమిచ్చే పరిస్థితి ఉండాలి
- ఉద్యాన, వాణిజ్య, ప్రకృతి సాగుకు మద్దతుగా నిలవాలి..
- డెయిరీని ప్రోత్సహించాలి
- రైతు ఆత్మహత్యల నివారణకు మేధో మథనం..
- రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల భేటీలో సీఎం

2లో

# ఫ్రాన్స్‌లో ప్రధాని

- మూడు రోజులు పర్యటన
- అధ్యక్షుడు మాక్రాన్‌తో విందు
- రేపు అమెరికాకు, ట్రంప్‌తో భేటీ

న్యూఢిల్లీ: ఐదు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరుకున్నారు. రక్షణ మంత్రి సెబ్ లెకొర్ను ఆయనకు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం దారి పొడవునా, హొటల్ వద్ద బారులు తీరిన భారతీయుల సమూహానికి మోదీ అభివాదం చేశారు. సాయంత్రం మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ విందు ఇచ్చారు. పలు దిగ్గజ టెక్ కంపెనీల సీఈఓలు కూడా విందులో పాల్గొన్నారు. దపారిస్‌లో జరుగుతున్న ఏఐ కార్యాచరణ శిఖరాగ్ర సదస్సుకు మాక్రాన్‌తో కలిసి మోదీ ఆతిథ్యమిస్తున్నారు. మంగళవారం సదస్సునుద్దేశించి మోదీ

- మిగతా 2వ పేజీలో








# ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

- సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే లభించేలా చర్యలు
- గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నిర్ణయం

హైదరాబాద్: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు చేపట్టనుంది. గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఇసుక మాఫియాపై ఉక్కు పాదం మోపాలని, ఇసుక రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తాను కూడా స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని తెలిపారు. కాంట్రాక్టు సంస్థలకు పెండింగ్ బిల్లులు చెల్లించడంతోపాటు బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలని సూచించారు. బుక్ చేసిన 48 గంటల్లో ఇసుక: ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏరియాల వారీగా సమీప ఇసుక రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా వ్యవస్థ ఉండాలన్నారు. ఇసుక వినియోగదారుల సమస్యల పరిష్కారానికి

- మిగతా 2వ పేజీలో




# 24 నుంచి బడ్జెట్ సమావేశాలు

అమరావతి, ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు ప్రారంభంకానున్నాయి. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగం తర్వాత సభ వాయిదా పడుతుంది. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగంపై చర్చను చేపడతారు. ఈ సమావేశాలను సుమారు 20 పని దినాలు నిర్వహించాలని భావిస్తున్నారు. అయితే బీఏసీలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాప్రతినిధుల అర్థవంతమైన భాగస్వామ్యం ఉండాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 22, 23న శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు, శిక్షణ తరగతులకు సమాయత్తంగా మంగళవారం చీఫ్ విప్, విప్‌లతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి స్పీకర్, డిప్యూటీ స్పీకర్, శాసనమండలి చైర్మన్, ఉభయసభలకు చెందిన ఇద్దరు చీఫ్ విప్‌లతోపాటు 18మంది విప్‌లు హాజరవుతారు.

# ఢిల్లీకి మహిళా సీఎం?

**కొత్త ఎమ్మెల్యేల నుంచే ఎంపిక!**

**బీజేపీ అధిష్ఠానం మల్లగుల్లాలు**

**నలుగురు మహిళల్లో చాన్స్ ఎవరికో?**

**మహిళలు, దళితులకు కేబినెట్లో పెద్దపీట**

2లో

# మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం..

- రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే ఒప్పుకోం
- నిర్ణయం తీసుకోవడానికి ఏదైనా గడువు ఉండాలి కదా!
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- మీరు అడిగే సమయానికి గడువు అనేది ఎంత?
- మీరు చెప్పకపోతే మీ సమయానికి గడువు మేమే పెడతాం..
- స్పష్టం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌ల ధర్మాసనం
- స్పందించేందుకు కొంత సమయం కావాలన్న స్పీకర్ కార్యదర్శి తరఫు న్యాయవాది రోహత్గీ
- విచారణ ఈనెల 18కి వాయిదా

న్యూఢిల్లీ: "ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో చర్యలు తీసుకోవడానికి మీకెంత సమయం కావాలో చెప్పండి. ఇంకా తగినంత సమయం కావాలని అడుగుతున్నారు. తగినంత సమయం అంటే ఎంత? ఆ సమయానికి ఏదైనా గడువు అనేది ఉండాలి కదా? ఇలా సమయాన్ని పెంచుకుంటూ వెళితే ఎలా? రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే.. మేం చూస్తూ ఊరుకోబోం" అని సుప్రీంకోర్టు పేర్కొంది. కావాల్సిన సమయం ఎంత అనేది చెప్పకపోతే.. తామే గడువు పెడతామని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తరఫు న్యాయవాదికి స్పష్టం చేసింది.

**రెండు పిటిషన్లపై విచారణ..**

బీఆర్ఎస్ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రా వ్, దానం నాగేందర్‌లపై ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్

- మిగతా 2వ పేజీలో





# ఎమ్మెల్యేకిచ్చే సమయమే ఇస్తాం

- 60 రోజులు రాకపోతే అనర్హత వేటు!
- బడ్జెట్ సమావేశాలకు జగన్ రావాలి
- గతంలోని కౌరవ సభలా అసెంబ్లీ నిర్వహించం
- గౌరవ సభలా హుందాగా నిర్వహిస్తాం: స్పీకర్ అయ్యన్న

న్యూఢిల్లీ, ఎలాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై, తమ నియోజకవర్గ సమస్యలపై మాట్లాడాలని సూచించారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం... ఒక ఎమ్మెల్యేకు ఇచ్చినంత సమయం సభలో మాట్లాడేందుకు ఆయనకు కూడా ఇస్తామని తెలిపారు. శాసనసభ సమావేశాలను కౌరవసభ



# వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతిఒక్కరు

## జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా

(ఒంగోలు ఫిబ్రవరి 10 అస్త్రంన్యూస్ ): వెట్టి చాకిరీ నిర్మూలనకు మనందరం కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా అన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థులతో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీని, ప్రచార వాహనాన్ని ప్రకాశం భవనం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు.

2లో

# ఫ్రాన్స్‌లో ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగిస్తారు. అనంతరం బుధవారం చారిత్రక నగరం మార్సెయిల్‌లో భారత్ తొలి కాన్సులేట్‌ను మాక్రాన్‌తో కలిసి ప్రారంభిస్తారు. కడారచ్‌లో ఫ్రాన్స్, భారత్, పలు ఇతర దేశాలు నిర్మిస్తున్న అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరి మెంటల్ రియాక్టర్‌ను సందర్శిస్తారు. తర్వాత ఫ్రాన్స్ గడ్డపై మొదటి, రెండో ప్రపంచ యుద్ధాల్లో ప్రాణాలర్పించిన భారత సైనికులకు మజార్గ్స్ వార్ సిమెట్రీ వద్ద నేతలిద్దరూ నివాళులర్పిస్తారు. అనంతరం మోదీ అమెరికా బయల్దేరి వెళ్తారు. ప్రధానిగా ఫ్రాన్స్‌లో మోదీకి ఇది ఆరో అధికారిక పర్యటన. గతేడాది భారత్%-%ఫ్రాన్స్ తమ వ్యూహాత్మక భాగస్వామ్యానికి పాతికేళ్ల వేడుక జరుపుకున్నాయి. ఇరు దేశాల భాగస్వామ్యం ఇన్నొవేషన్లు, టెక్నాలజీ, మారిటైం, రక్షణ సహకారం, ఉగ్రవాదంపై పోరు, ఆరోగ్యం, సంప్రదాయేతర ఇంధన వనరులతో పాటు పలు రంగాలకు విస్తరించిందని విదేశాంగ శాఖ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొంది. మాక్రాన్ ఆహ్వానం మేరకు మోదీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్నారు.

**యూఎస్‌తో బంధం బలోపేతం**

తన అమెరికా పర్యటన ఇరుదేశాల బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని మోదీ ఆశాభావం వెలిబుచ్చారు. "టెక్నాలజీ, వర్తకం, రక్షణ, ఇంధన, సరఫరా తదితర రంగాల్లో అమెరికాలో బంధాన్ని సుదృఢం చేసే అజెండా రూపకల్పనకు నా పర్యటన దోహదం చేయనుంది. ట్రంప్ తొలి హయాంలో పలు అంశాలపై ఆయనతో సన్నిహితంగా కలిసి పని చేశా. ఆయన రెండోసారి బాధ్యతలు చేపట్టాక తొలిసారి భేటీ అవబోతున్నా. నా మిత్రున్ని కలిసేందుకు ఉత్సుకతతో ఎదురు చూస్తున్నా" అంటూ ఫ్రాన్స్ బయల్దేరే ముందు ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేకిచ్చే సమయమే ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మాదిరిగా కాకుండా గౌరవసభలా హుందాగా నడుపుతామని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాలకైనా ఆయన రావాలని సూచించారు. ప్రతిపక్ష హోదా లేని జగన్‌కు సీఎంకు ఇచ్చినంత సమయం ఎలా ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. సోమవారం ఏపీ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడారు. 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలకు ఈ నెల 22, 23 తేదీల్లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని స్పీకర్ తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించామని తెలిపారు. 23న రాజ్యసభ మాజీ చైర్మన్ వెంకయ్యనాయుడు రానున్నట్లు తెలిపారు. జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రావాలని హితవు పలికారు. సభలో వారికైనా మాట్లాడే స్వేచ్ఛనివ్వాలని జగన్‌కు సూచించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా స్పీకర్‌కు లేఖలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టడం కుదరదని స్పీకర్ అయన్నపాత్రుడు స్పష్టం చేశారు.

# మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం..

(మొదటి పేజీ తరువాయి)

(ఎస్ఎల్పీ), మరో ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీని వాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరెకపూడి గాంధీలపై బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు రిట్ పిటిషన్ దాఖలు చేసిన విష యం తెలిసిందే. ఈ రెండు పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం విచా రణ చేపట్టింది. స్పీకర్ తరపున సీనియర్ న్యాయ వాది ముకుల్ రోహత్గీ వాదనలు విని పించగా.. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ఆర్యామ సుందరం, దామ శేషాద్రినాయుడు, పి.మోహిత్‌రావు వాదనలు వినిపించారు. తొలుత పిటిషనర్ల తరపు న్యాయవాది శేషాద్రినాయుడు వాదనలు వినిపిస్తూ.. "బీఆర్ఎస్ పార్టీ నుంచి ఫిరాయించిన ఓ ఎమ్మెల్యే ఏకంగా కాంగ్రెస్ తరఫున ఎన్నికల్లో పోటీ చేశారు. మరో ఎమ్మెల్యే ఆయన కుమార్తె కోసం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేశారు" అని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తాము విచారణ జరుపుతున్నది ఎన్నికల ప్రచారంపై కాదని, అనర్హత పిటిషన్‌పై మాత్రమేనని, అందువల్ల పిటిషన్‌లో ఉన్న అంశాలను ప్రస్తావించాలని సూచించింది. పిటిషన్‌పై స్పందించేందుకు మీకెంత సమయం కావాలని స్పీకర్ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. తమకు ఇంకా తగినంత సమయం కావాలని రోహత్గీ బదులిచ్చారు. ఈ సమయంలో పిటిషనర్ల తరపు మరో న్యాయవాది ఆర్యామ సుందరం జోక్యం చేసుకుంటూ.. "ఇప్పటికే పది నెలలు గడిచింది, మొదట్లోనే దీనిపై స్పీకర్ స్పందించి ఉంటే.. మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించేవారు కాదు" అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అయితే తమకు ఇంకా సమయం కావాలని రోహత్గీ ఈ సందర్భంగా అభ్యర్థించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. "తగినంత టైం అంటే ఎంత? అసెంబ్లీ గడువు ముగిసేంత సమయం కావాలా? మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల హక్కులకు సంబంధించిన అంశం ఇది. రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే మేం చూస్తూ ఊరుకోం" అని స్పష్టం చేసింది. సంపత్‌కుమార్, సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ కోరిన 'తగినంత సమయం' అంశంలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును రోహత్గీ ప్రస్తావించారు. దీనితో 'తగినంత సమయం' అంటే ఎంత అని రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. "తగినంత సమయం అంటే రెండు నెలలు, మూడు నెలలు అని ఏదీ కూడా ఆ తీర్పులో ధర్మాసనం చెప్పలేదని రోహత్గీ బదులిచ్చారు. రోహత్గీ సమాధానంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "డిక్షనరీ ప్రకారం 'తగినంత సమయం (రీజనబుల్ టైం) అంటే ఎంత? పది నెలలు రీజనబుల్ టైం కాదా? అయితే మీ దృష్టిలో రీజనబుల్ టైం అంటే ఎంతో చెప్పండి? మీరు చెప్పే రీజనబుల్ టైమ్‌కు గడువు అనేది ఉందా, లేదా? పోనీ మీరు రీజనబుల్ టైం చెప్పకపోతే.. మేమే ఓ గడువు విధిస్తాం. ఆ గడువులోపు దానిని పూర్తి చేయండి" అని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. అయితే 'రీజనబుల్ వ్యక్తికి రీజనబుల్ టైం ఇవ్వాల'ని రోహత్గీ తిరిగి అభ్యర్థించారు. "రీజనబుల్ వ్యక్తి దృష్టిలో రీజనబుల్ టైం అంటే ఏంటీ, అసలు ఎంత సమయం కావాలి?" అని ధర్మాసనం ఆగ్రహంగా స్పందించింది. దీనికి బదులు ఇచ్చేందుకు రెండు, మూడు రోజులు సమయం కావాలని రోహత్గీ విజ్ఞప్తి చేయగా.. ధర్మాసనం అంగీకరించి తదుపరి విచారణను ఈనెల 18కి వాయిదా వేసింది. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ తరపు న్యాయవాది పి.మోహిత్‌రావు పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సంబంధించిన అన్ని ఆధారాలను ధర్మాసనానికి సమర్పించామని చెప్పారు.

# 15% వృద్ధి రేటు సాధనే లక్ష్యం

అమరావతి, 'స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నాం. 15% వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకర్ల సహకారం ఎంతో అవసరం. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉంది. దీనికి బ్యాంకర్ల నుంచి తగిన మద్దతు కావాలి' అని సీఎం చంద్రబాబు కోరారు. సోమవారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ 'ప్రజల ఆహారపుటలవాట్లు మారుతున్నాయి. దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోంది. వ్యవసాయ పంటల స్థానంలో ఉద్యాన పంటల సాగు వస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని, ఉద్యాన రైతులకు బ్యాంకర్లు విరివిగా రుణాలివ్వాలి. ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగు చేసే రైతులకు బ్యాంకులు సాయపడాలి. అన్ని అర్హతలున్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15నిమిషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి ఉండాలి. డెయిరీ రంగాన్ని ప్రోత్సహించడం తమ ప్రభుత్వ విధానం. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంట ఉత్పత్తిని పారబోసే పరిస్థితి కనిపిస్తోంది. దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నాం. 'ప్రోడక్ట్ ఫర్‌ఫెక్షన్' పైనా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి, వైద్యం కోసం ఢిల్లీ బాట పడుతున్నారు. ఇలాంటి సమస్యలకుప్రకృతి సేద్యం గేమ్ ఛేంజర్ అవుతుంది. ఉద్యాన పంటల సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకర్లు మద్దతుగా నిలవాలి' అని కోరారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలూ దెబ్బతిన్నాయని, వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారమిచ్చి, సహకరించాలని సీఎం కోరారు. సాగు రంగంలో డ్రోన్ టెక్నాలజీకి సహకరించాలని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర పునర్నిర్మాణానికి, హెల్త్, వెల్త్, హ్యాపీ ఏపీకి సహకరించాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు సహకరించాలని ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. సమావేశంలో సీఎస్ విజయానంద్, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌బాబు, యూబీఐ సీఈవో మణిమేఖలాయ్, ఆర్బీఐ ఆర్డీ బషీర్, వివిధ బ్యాంకుల అధికారులు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**99% రుణాల పంపిణీ: బ్యాంకర్లు**

రాష్ట్రంలో 2024-25లో బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం గత డిసెంబరు నాటికి రూ.5.40లక్షల కోట్ల రుణ పంపిణీ లక్ష్యంలో రూ.5.34లక్షల కోట్లు (99%) సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. వ్యవసాయ రుణాల పంపిణీ లక్ష్యం రూ.2.64లక్షల కోట్లలో రూ.2,37లక్షల కోట్లు, ప్రాధాన్య రంగాలకు రూ.3.37లక్షల కోట్లలోరూ.3.26లక్షల కోట్లు, ఎంఎసఎంఈ రంగం లో రూ.87వేల కోట్లలో రూ.79వేల కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65లక్షల కోట్లలో రూ.2.08లక్షల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. 2024 ఖరీఫ్‌లోపంట రుణాలు రూ.97,940కోట్లు, అనుబంధ రంగాల కింద రూ.55,860కోట్లు కలిపి, మొత్తం రుణ లక్ష్యం రూ.1,53,800కోట్లు కాగా, రూ.1,69,797కోట్లు (110%) బ్యాంకులుపంపిణీ చేశాయి. 2024-25రబీలో పంట రుణాలు రూ.68,060 కోట్లు, అనుబంధ రంగాలకు రూ.42,140 కోట్లు కలిపి, మొత్తం రూ.1,10,200 కోట్ల రుణ లక్ష్యంలో గత డిసెంబరు నాటికి రూ.67,472 కోట్లు(61%) రైతులకు పంపిణీ చేశాయి. 2024-25లో 10లక్షల పంట సాగుదారు హక్కు పత్రాలు కౌలు రైతులకు పంపిణీ చేయగా, ఈ ఏడాది రూ.4వేల కోట్ల రుణాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈలక్ష్యంలో రూ.3,826.41 కోట్లు(96%) బ్యాంకులుపంపిణీ చేశాయి. కాగా, 2024-25 బడ్జెట్‌లో వడ్డీలేని, పావలా వడ్డీ రుణాలు రూ.628కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల మాటే వినిపించకూడదని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనే దానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేంద్రం ఎంఎసఎంఈలకు రుణాలను సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని ఆయన కోరారు. ఎంఎసఎంఈలకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో తాము పని చేస్తున్నామని, ఇది సాకారం కావాలంటూ, చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం చేయాలని సూచించారు. 'పీఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్‌ను పొందటమే కాకుండా, మిగులు విద్యుత్‌తో ప్రజలుఆదాయం పొందే అవకాశముంది.

# వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషిచెయ్యాలి





ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1976వ సంవత్సరం ఫిబవరి 9వ తేదీన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం అమలులోనికి వచ్చిందన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఫిబవరి 9వ తేదీని వెట్టి చాకిరీ నిర్మూలన దినోత్సవం గా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు వెట్టి చాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే, జిల్లాలో వెట్టి చాకిరీకి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా ఒక ప్రచార వాహనం కూడా ఏర్పాటు చేశామన్నారు. వెట్టి చాకిరీ చట్టప్రకారం నేరం అన్నారు. దీనిని ఎవ్వరూ ప్రోత్సహించరాదని కలెక్టర్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరీ నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీదేవి, డి.ఎం.అండ్ హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, డి,ఈ.ఓ. కిరణ్ కుమార్, డి.ఎస్. ఓ. పద్మశ్రీ, డి.సి.పి. ఓ. దినేష్ కుమార్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రియాంక , శ్యామ్, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్ కుమార్, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి మహిళా సీఎం?

న్యూఢిల్లీ: ఢిల్లీకి మరోసారి మహిళే ముఖ్యమంత్రి కానున్నారా? బీజేపీ అధిష్టానం ఆ దిశగానే ఆలోచిస్తున్నట్టుగా సంకేతాలు వెలువడుతున్నాయి. అత్యున్నత వర్గాలను ఉటంకిస్తూ పార్టీ వర్గాలు కూడా అదే చెబుతున్నాయి. కాబోయే సీఎం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లోంచే ఎంపికవుతారని కూడా తెలుస్తోంది. పార్టీలో పలువురు నేతల అభిప్రాయం కూడా అదే కావడంతో ఈ విషయంలో అధిష్టానం రెండో ఆలోచన చేయకపోవచ్చంటున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను బీజేపీ ఓడించడం తెలిసిందే. తద్వారా ఢిల్లీలో 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. బీజేపీ తరఫున నలుగురు మహిళలు ఎమ్మెల్యేలుగా గెలిచారు. సీఎం పదవికి మహిళనే ఎంచుకుకోవాలని పార్టీ నిర్ణయిస్తే వారిలో ఎవరికి అదృష్టం దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. అంతేగాక వెనకవబడ్డ వర్గాల నుంచి ఒకరిని ఉప ముఖ్యమంత్రిని కూడా చేసే అవకాశమున్నట్టు తెలుస్తోంది. మహిళలకు, దళితులు, ఇతర వెనకబడ్డ వర్గాలకు మంత్రివర్గ కూర్పులో కూడా అధిక ప్రాధాన్యం దక్కడం ఖాయమంటున్నారు. ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియపై పార్టీ పెద్దలు ఇప్పటికే దృష్టి పెట్టారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే పలుమార్లు సమావేశమై దీనిపై చర్చించారు. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో ఆప్ సారథి అరవింద్ కేజ్రీవాల్‌పై సంచలన విజయం సాధించిన బీజేపీ నేత పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ రెండు రోజులుగా వార్తలు వస్తుండటం తెలిసిందే. ఆయన మాజీ సీఎం కుమారుడు. పర్వేశ్ తండ్రి సాహిబ్‌సింగ్ వర్మ బీజేపీ తరఫున ఢిల్లీ సీఎంగా పని చేశారు. పర్వేశ్‌తో పాటు వీరేంద్ర గుప్తా, సతీశ్ ఉపాధ్యాయ, ఆశిష్ సూద్, పవన్ వర్మ తదితరుల పేర్లు కూడా చక్కర్లు కొడుతున్న తరుణంలో తాజాగా అనూహ్యంగా మహిళా సీఎం ప్రతిపాదన తెరపైకి వచ్చింది. నాలుగు రోజుల విదేశీ పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోదీ 13న తిరిగి రానున్నారు. సీఎం అభ్యర్థిపై ఆ తర్వాతే నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. బహు శా 15వ తేదీకల్లా దీనిపై స్పష్టత వస్తుందంటున్నారు. బీజేపీ నుంచి నలుగురు మహిళలు ఎమ్మెల్యేలుగా గెలిచారు. షాలిమార్‌బాగ్ స్థానం నుంచి రేఖా గుప్తా, నజఫ్‌గఢ్ నుంచి నీలం పెహల్వాన్ 29 వేల పై చిలుకు మెజారిటీతో నెగ్గారు. గ్రేటర్ కైలాష్ నుంచి శిఖా రాయ్ 3,188 ఓట్ల మెజారిటీతో ప్రముఖ ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్‌పై నెగ్గారు. వాజీపూర్ నుంచి పూనం శర్మ కూడా 11 వేల పై చిలుకు మెజారిటీతో విజయం సాధించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

(మొదటి పేజీ తరువాయి)



ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసి సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని ఆదేశించారు. "నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయండి. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో అనేక మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలి. ఇసుక వెలికితీత, విక్రయాల్లో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ పర్మినెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలి" అని సీఎం సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్‌తోపాటు గనులు, ఖనిజాభివృద్ధి శాఖ, హైడ్రా అధికారులు పాల్గొన్నారు.

**అక్రమ రవాణాకు 'హైడ్రా'తో అడ్డుకట్ట**

ఇసుక రవాణా పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించి.. జిల్లాల వారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. "హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగిస్తున్నాం. ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలి. ప్రతి ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తోపాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఉండేలా చూడాలి.

ప్రజల అస్త్రం

మంగళవారం
11-2-2025

# వెలవెల పోతున్న రెవెన్యూ కార్యాలయం










## అధికారులు నిల్ అర్జీలు ఫుల్

## పేరుకుపోతున్న దరఖాస్తులు

## ఇబ్బందులు పడుతున్న అర్జీదారులు

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** చీడికాడ రెవెన్యూ కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కాక అర్జీధార్లు అగచాట్లు పడుతున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ డిసెంబర్ 31న పదవీ విరమణ చేయడంతో ఆస్థానం కాలి ఏర్పడింది. కార్యాలయంలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ అనారోగ్యం కారణంగా సెలవుపై వెళ్లారు. చీడికాడ మండల సర్వేయర్ బదిలీ కావడంతో ఆస్థానం కాళీ ఏర్పడింది. ప్రధాన పోస్టులు ఖాళీ ఏర్పడడంతో భర్తీ కాకపోవడం వల్ల అర్జీదారులు మనకి ఇబ్బందులు పడుతున్నారు. తహసిల్దార్ కార్యాలయానికి సమస్యలపై అర్జీలు పెట్టుకున్న అర్జీదారులు తమ సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయా అని ఎదురుచూస్తున్నారు. ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న దేవరాపల్లి తహసిల్దార్ అప్పుడప్పుడు వచ్చి వెళ్లడం, అత్యవసర పరిస్థితుల్లో ఇక్కడి సిబ్బంది దస్త్రాలను ఆమె వద్దకు తీసుకువెళ్లి సంతకాలు పెట్టించడంతో కాలయాపన జరుగుతూ అర్జీదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తహసిల్దార్ పదవీ విరమణ చేసి నెల రోజులు దాటిన నియమించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందనకు తప్పదు.

తహసిల్దార్, ఉపతాహసిల్దార్, మండల సర్వేయర్ పోస్టులు భర్తీ కాకపోవడంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అయినప్పటికీ ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టిస్తారించకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదునుగా భావించి మండలంలో ఇసుక మాఫియా గ్రావెల్ రవాణా దారులు రెచ్చిపోయి మరి అక్రమంగా తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత యంత్రాంగం స్పందించకపోవడం విచారకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తహసిల్దార్, సర్వేయర్లను నియమించడమే కాకుండా తహసిల్దార్ కార్యాలయంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇసుక గ్రావెల్ అక్రమ రవాణాలను అరికట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.



# డి వార్నింగ్ మాత్రలు పంపిణీ చేసిన కృష్ణ మూర్తి

**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి:** కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల అన్ని పాఠశాలలలో గవర్నమెంట్ హాస్టల్స్ జూనియర్ కాలేజ్ గ్రామస్థాయిలో ఉన్న అంగన్వాడి సెంటర్స్ పిల్లలందరికి డి వార్నింగ్ మాత్రం ఎంఈఓ కృష్ణమూర్తి పంపిణీ చేశారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం లో భాగంగా మాత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థినీ విద్యార్థులు మంచినీరును మరిగించి తాగాలని వ్యక్తిగత శుభ్రత పాటించమని సూచించారు. గ్రామస్థాయిలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి ఆరోగ్య సమస్యలు రాకుండా ఈ నేషనల్ డి వార్మింగ్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష మాట్లాడుతూ టాబ్లెట్స్ ప్రతి ఒక్క స్టూడెంట్ కూడాను క్రమం తప్పకుండా మింగాలని సూచించడమైనదని, కడుపులో ఉన్న నులిపురుగులు కొంకపురుగులు ఏలిక పాములు ఈ టాబ్లెట్ వేసుకోవడం వల్ల చనిపోతాయని, ప్రతి ఒక్కరూ ఈ మాత్రలు మింగాలని సూచించారు. మాఫ్ అఫ్ డే ఫిబ్రవరి 17న ఎవరైతే మిస్సయిన చిల్డ్రన్స్ వాళ్లకు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి శిరీష మెడికల్ ఆఫీసర్ కే సుబ్రహ్మణ్యం ఆరోగ్య విస్తరణ అధికారి, బి కృష్ణవేణి హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ వేదవతి హెల్త్ సూపర్వైజర్ ఎస్ లలితమ్మ మోహన్ రావు నాగరాజు తులసి రత్నం కాంతమ్మ అశోక్ కుమార్ రోషిని మహేష్ పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి :** జాతీయ నులిపురుగుల నివారణ వారోత్సవాల్లో భాగంగా నులిపురుగులు నివారణ నిమిత్తం మండల పరిధిలో గల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మూడు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు గల విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ 400ఎంజి అందజేశారు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికలు 2 నందు విద్యార్థులకు మందులు వేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణ మూర్తి , మండల విద్యాశాఖ అధికారి మురళీకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి 2 ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బంది పాల్గొన్నరు. ఇందు జ్వరము తలనొప్పి ఉన్న విద్యార్థులకు రెండో దఫా అనగా 17న మందు వేసుకోవాల్సిందిగా సూచించారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** ప్రతి అంగన్వాడి కేంద్రం లో 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండెజోల్ మాత్రలుసోమవారం పిల్లలకు మింగించారు. మొత్తం ప్రాజెక్టు పరిధిలో 7 సెక్టర్లు 160 కేంద్రాల్లో 5 వేలమంది పిల్లలకు పైగా ఈ టాబ్లెట్స్ డిస్ట్రిబ్యూట్ చేసినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని విజయకుమారి తెలిపారు. మరియు ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనుసందర్శించారు. డౌనూరు ఆరోగ్య కేంద్రం పరిధి లోని రొబ్బసింగి,గోపవరం తో పాటుగా డౌనూర్ కేంద్ర పరిధిలో గా హామ్లెట్ గ్రామం అయిన ఉసిరికపాడు లో ఉండే పిల్లలందరికీ నులిపురుగుల టాబ్లెట్స్ అందరికీ వేయించారు. ఉసిరికపాడు లో గర్భవతులకు బాలింతలకు టాక్ హెూం రేషన్ కూడా ఇవ్వటం అయినది ఈ కార్యక్రమ%శీ%లో వైద్యాధికారి, , ఏఎన్ఎం, ఆశ అంగన్వాడి టీచరు ఎమ్మెస్ కే నాగమణి, హెచ్ వి సూపర్వైజర్ సునీత పాల్గొన్నారు.





# సర్పంచును పరామర్శించిన బొత్స..

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా గరివిడి మండలం శేరిపేట గ్రామ సర్పంచ్ పిల్ల ఆదినారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైసీపీ నాయకులు,గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులుగా రౌతు కృష్ణవేణి..

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా మెరకముడిదాం మండలం జనసేన పార్టీ అధ్యక్షురాలు రౌతు కృష్ణవేణి ఆంధ్రప్రదేశ్ జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులుగా నియమింపబడ్డారు. సోమవారం జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు కర్ణ మురళీ కృష్ణ నాయుడు కార్యాలయంలో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాపు సంఘం సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇటువంటి మంచి అవకాశం ఇచ్చిన కర్ణ మురళీ కృష్ణ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం జనసేన పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఆమెకు అభినందనలు తెలియజేసారు.



# లంగుపర్తి పిహెచ్సి పరిధిలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

## నులిపురుగుల నిర్మూలనకూ అందరి భాగస్వామ్యంతో పని చేస్తున్నాం: డా. మంజు భార్గవి

**అనంతగిరి,అస్త్రం ప్రతినిధి :** అందరి భాగస్వామ్యంతో నులిపురుగుల నివారణకు కృషి చేస్తామని లొంగపర్తి ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారిని మంజు భార్గవి అన్నారు. అల్లూరి జిల్లా,అనంతగిరి మండలంలో గల లుంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో లంగుపర్తి, పెద్ద బిడ్డ,గుమ్మ,వాలసి,వెంగడా పైనంపాడు పంచాయతీలో ఉన్న స్కూల్స్,అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు డాక్టర్. మంజు భార్గవి ఆధ్వర్యంలో అల్బెండ్ జోల్ మాత్రలు పంపిణి చేసి వాళ్ళతో మింగించారు,ఈ సందర్భంగా డాక్టర్. మంజు భార్గవి మాట్లాడుతూఒక సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఆరు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు స్కూల్ లో ఆల్బెండజోల్ మాత్రలు(400, మీ.గ్రా) ఉచితంగా లభించునన్నారు. అనంతరం పిల్లలకు నలుపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి అనే విషయాలను వివరించారు, ఈ క్రీములు పిల్లలు తీసుకునే ఆహారం ద్వారా పేగుల్లో ప్రవేశించి రక్తంలో చేరవలసిన పోషకాలను తీసుకోవడంలో చిన్నారులు రోగాల భారీన పడతారన్నారు పిల్లల్లో సాధారణంగా మూడు రకాల నులి పురుగులు కనబడతాయన్నారు, అందులో ఒకటి ఏలిక పాములు,రెండు నులీ పురుగులు,మూడు కొంకి పురుగులు పిల్లల్లో తయారవుతాయన్నారు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోక పోవడం వలన, బహిరంగ మలవిసర్జన చేయడం వలన వేగంగా క్రీములు వృద్ధి చెందుతాయన్నారు, పిల్లలకు మట్టిలో ఆడుకున్నప్పుడు చేతులు కడుక్కోకుండా ఆహారం తీసుకున్నప్పుడు ఈ నులిపురుగులు తయారవుతాయని తెలిపారు, నలుపురుగులు సంక్రమణ వలన పిల్లలు తరచుగా అనారోగ్యానికి గురవుతారన్నారు,అలాగే రక్తహీనతకు గురై చదువు పట్ల ఏకాగ్రతను కోల్పోతారని తెలిపారు, నులిపురుగులు నిర్మూలన, నివారణ కొరకు ప్రతిరోజు మూత్రము, మలవిసర్జన చేసినప్పుడు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అలాగే పరిసరాల పరిశుభ్రతను శుభ్రం



చేసుకోవాలని, తాగే నీళ్ల మరగ పెట్టుకుని గోరువెచ్చగా అయ్యాక తాగాలని ఇలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తల్లిదండ్రులకు పిల్లలందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో లుంగపర్తి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మంజు భార్గవి, హెల్త్ సూపర్వైజర్, పి.వి.లక్ష్మి,ఆరోగ్య విస్తరణ అధికారి, బి.సంజీవరావు, లుంగుపర్తి ప్రధాన ఉపాధ్యాయులు,వాలసి ప్రధానోపాధ్యాయులు, పెద్దబిడ్డ ప్రధాన ఉపాధ్యాయులు శ్యాంసుందర్,మన్నీ క్లస్టర్ కోఆర్డినేటర్ అప్పలకొండ, ఏంల్ హెపి, సుధా,లక్ష్మీ ప్రసన్న,ఏఎన్ఎమ్స్, గంగాభవాని,బాలనాగమ్మ, రోజా రాణి,నాగమణి, పద్మ, లక్ష్మీపార్వతి,హెల్త్ అసిస్టెంట్ నారాయణరావు మన్నీ మిత్ర ఈశ్వరరావు,శాంతి,అశోక్,

అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ఆయా పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు పాల్గొన్నారు.

ప్రజల అస్త్రం

మంగళవారం
11-2-2025



## నులి పురుగుల దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు

**కొయ్యూరు: అస్త్రం ప్రతినిధి:** మండలంలోని రాజేంద్రపాలెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ నులిపురుగుల దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు . అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కొయ్యూరు మండల పరిధిలోగల అన్ని అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అవగాహనతో పాటు ప్రపంచ నులు పురుగుల దినోత్సవ పోస్టన్ని ఆవిష్కరించి ఆ పాఠశాల పిల్లలుచే టాబ్లెట్ లు వేయిపించారు. సంవత్సరానికి ( ఫిబ్రవరి 10 %ఄ% ఆగస్టు 10) నెల లో రెండు దపాలుగా ( ఆల్బెంజైయిల్ టాబ్లెట్స్) మూడు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల గల పిల్లలందరూ తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకునేలాగా ఆదేశాలు జారీ చేశారు . ఈ కార్యక్రమంలోఎంపీడీవో ఏస్ కె వి ప్రసాద్, తో పాటు ఎంఈఓ రాంబాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీఠ సింహాచలం, రాజేంద్రపాలెం పిహెచ్సి అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఆ పీహెచ్సీ పరిధి ఏఎన్ఎంలు హాజరయ్యారు.

## మద్యం షాపుల వేలాం వాయిదా



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** గీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపు పై టెండర్లు వాయిదా వేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో చాగల్లు మండలానికి 1 టి తాళ్లపూడి, మండలానికి 1 టి బీసీ శెట్టిబలిజ కులాలకి కేటాయించిన షాపులను ఈనెల 10వ తారీఖున జరగవలసిన లక్కీ డ్రా కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని ప్రోహిబిషనల్ ఎక్సేంజ్ ఇనస్పెక్టర్ జి. సత్యనారాయణ తెలియజేశారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున వాయిదా వేసారని రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకుని కల్లుగీత కులాల లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదిని తరువాత తెలియజేస్తామన్నారు.

## ఎమ్మెల్సీ నామినేషన్ కు తరలి వెళ్లేన నేతలు



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ సోమవారం ఏలూరు కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు, కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి కార్ల ర్యాలీతో ఏలూరు నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

# 30.47 కోట్లతో మండలంలో తాగినీటి పథకాలు: ఏఈ కనకమ్మ...

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని 23 పంచాయతీ పరిధిలో జల జీవన మిశ్రమం ద్వారా 83 మంచినీటి పథకాల నిర్మాణానికి 30 కోట్ల 47 లక్షలు మంజూరైనట్లు మండల తాగునీటి సరఫరా విభాగం ఏఈ కనకమ్మ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు 55 పథకాలు పూర్తయ్యాయని మిగిలిన వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఆరు నెలల సమయం తమకు ఇచ్చిందని ఈ ఆరు నెలల్లో పథకాలు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. కొన్నిచోట్ల చిన్న చిన్న పనులు తప్ప మిగిలినవన్నీ పూర్తయ్యాయని అవి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కొన్నిచోట్ల అపరిస్కృతంగా పనులు ఉన్నాయని తెలపగా అవి గత ఏఇ చూస్తున్నారని దానికి సమాధానం చెప్పలేను అన్నారు. పథకాలు మంజూరై నిర్మాణాలు ప్రారంభమైనప్పుడు విధుల్లో ఉన్న ఏఈ శ్రీకాంత్ గత ఏడాది సెప్టెంబర్ లో బదిలీ కావడంతో ఆ స్థానంలో ఏఈ కనకమ్మ నియమితులయ్యారు. గత ఏడాది సెప్టెంబర్ 27న విధుల్లో చేరిన ఏఈ కనకమ్మ మంచినీటి పథకాల నిర్మాణ బాధ్యతలను చూడాల్సి ఉంది. కానీ ఏ సమస్యపై విలేకరుల ప్రశ్నించిన గత ఏ ఈ చూస్తున్నారు. అది నాకు సంబంధం లేదు అని చెబుతున్నారు. వాస్తవంగా అప్పటివరకు విధుల్లో ఉన్న అధికారి బదిలీ అయితే ఆ స్థానంలో వచ్చిన అధికారి అప్పటినుండి మిగిలిన కార్య కళా పాలు నిర్వహణ బాధ్యతను తీసుకుంటారు. కానీ ప్రస్తుత అధికారిని ఆ బాధ్యతలు నేను చూడటం లేదు అనడం గమనార్హం. అయితే ఇదే కాకుండా మండలంలో ముగ్గురు బోర్ మెకానిక్ లో ఉండగా ఇరువురే మరమత్తుల పనులకు వెళ్తున్నారు. మరొక వ్యక్తి ఏ ఈ వెంట తిరుగుతూ ఆమె వాహన శోధకునిగా మారారని ఆరోపణలు మండలంలో అధికంగా వినిపిస్తున్నాయి. ఆర్డబ్ల్యూఎస్ శాఖలో ఆ బోర్ మెకానిక్ చెప్పిందే విధంగా కొనసాగుతుందని. ఏ ఈ సైతం బోర్ మెకానిక్ చెప్పిన పనులే చేస్తున్నారని, ఎవరైనా విలేకరులు ఏఈని ప్రశ్నిస్తే బోర్ మెకానిక్ ని అడిగి చెబుతానని సమాధానాలు చెబుతున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. ఈ కార్యాలయంలో అధికారి ఏఈ నా లేక బోర్ మెకానిక్ ఆ అన్నది అంతు చిక్కని ప్రశ్నగా మారింది. మరో విషయం ఏమిటంటే



ఈ కార్యాలయం బోర్ మెకానిక్ కను సన్నల్లోనే కొనసాగుతుందనే ఆరోపణలు లేకపోలేదు. మండలంలో ముగ్గురు బోర్ మెకానిక్ లకు 23 పంచాయతీలను కేటాయించినట్లు తెలుస్తోంది. కానీ ఇరువురు బోర్ మెకానిక్ లే బోర్ల మరమ్మతులకు వెళ్తున్నారని ఓ బోర్ మెకానిక్ ఏ ఈ వెంట తిరుగుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. సదరు బోర్ మెకానిక్ కార్యాలయానికే పరిమితమయ్యారనే విమర్శలు లేకపోలేదు. కార్యాలయానికి విలేకరులు ఎప్పుడు వెళ్లిన సదరు బోర్ మెకానిక్ కార్యాలయంలో దర్శనం ఇవ్వడం విలేకరుల దృష్టి పడుతుందే తప్ప బోరు మరమ్మత్తులు చేసేందుకు వెళ్లిన సంఘటనలు ఎక్కడా కనిపించడం లేదనే అభిప్రాయాలు లేకపోలేదు.ఈ కార్యాలయంలో ఎంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారో అంత చిక్కడం లేదు. అయితే ఈ విషయమై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి హేమ సుందర్ వద్ద ప్రస్తావించగా తన దృష్టికి రాలేదని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణీ చేసిన ఎం.పీ



**అనకాపల్లి ఉత్తరాంధ్ర బ్యూరో:** అనకాపల్లి ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 14 చెక్కులు గానూ 39,93,724 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ఎన్నడూ లేనంతగా సహాయాన్ని అందజేస్తున్నారనిపేర్కొన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని వారు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి స్థానిక కూటమి నాయకుల ద్వారా కార్యాలయం కు వచ్చి వినతి చేసుకున్న 14 మంది కు ఎం.పీ సి.ఎం రమేష్ సిఫార్సు లేఖ ద్వారా సుమారు నలభై లక్షల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయంచెక్కులు మంజూరులో కృషి చేసినందుకుగాను నేతలు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వర్ రావు జనసేన చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.





## నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు

సిఐ ఎస్ శ్రీనివాసరావు

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు విజయనగరం పట్టణం తోట పాలెం , వైయస్సార్ కాలనీ వద్ద కొంతమంది దాతలు సహాయంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని 1 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. తోట పాలెం, వైయస్సార్ కాలనీ నుండి ప్రదీప్ నగర్ లోని ఎస్బిఐ బ్రాంచ్ వరకు సుమారు 14 కెమెరాలను ఇన్స్టాల్ చేయడం జరిగిందని సదరు కెమెరాలు పగటిపూట, రాత్రిపూట అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయబడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా మిగతా చోట్ల కూడా దాతలు సహాయంతో పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కెమెరాలు వలన నేరస్తులపై నిఘా ఉంచడంతోపాటు , ఏదైనా నేరం జరిగిన వెంటనే ఎవరు చేశారు , ఎంతమంది నేరంలో పాల్గొన్నారు వంటి విషయాలు తెలుసుకుని నేరస్తులను పట్టుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

## మానవత్వం చాటిన హోంమంత్రి అనిత

**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు**

**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** రోడ్డు ప్రమాద బాధితురాలికి స్వయంగా సపర్యలు చేసి హోంమంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. హోంమంత్రి అనిత గారు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం వెళ్తుండగా నర్సరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద బైక్ ప్రమాదం జరిగింది.ప్రమాదాన్ని చూసిన హోంమంత్రి అనిత వెంటనే కాన్వాయ్ ఆపి.బాధితుల దగ్గరకు వెళ్లారు. గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు చేశారు. హుటాహుటిన వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ప్రమాదంపై హోంమంత్రి స్పందించిన తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.



## శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న పొదిలి శివాలయం

**నూతన బాధ్యతలు చేపట్టిన ఇ.ఓ నారాయణరెడ్డి**

**ఈనెల 18వ తేదీ నుండి వచ్చేనెల 3 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు**



**(ఫిబ్రవరి 10 అస్త్రంన్యూస్ పొదిలి ):** పొదిలి పట్టణంలోని శ్రీపార్వతీదేవి సమేత నిమ్మ మహేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 26 వ తేదీన శివరాత్రి పర్వదిన సందర్భంగా ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన ఇఓ భాధ్యతలు చేపట్టిన నర్రా నారాయణరెడ్డి రథోత్సవ సందర్భంగా రథానికి టెంకాయలు కొట్టి మరమ్మత్తులకు శ్రీకారంచుట్టారు. ఈనెల 27 వ తేదీన జరిగే రథోత్సవం సందర్భంగా భక్తులు భారీగా పాల్గొంటున్న సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు లేకుండా పోలీసుల సహాయంతో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు తగు సౌకర్యాలు కలిపిస్తున్నట్లు ఆయన తెలిపారు

ప్రజల అస్త్రం

మంగళవారం
11-2-2025

# 10 పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా అడుగులు

## జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు

## గురుకుల విద్యాలయం, బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** అనకాపల్లి జిల్లా పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావు నాయుడు పేర్కొన్నారు. రాత్రి పూట పదవ తరగతి విద్యార్థులు ఇంటి దగ్గర చదువుతున్నదీ లేనిదీ తెలుసుకునేందుకు విద్యార్థుల ఇళ్లను ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సందర్శించి పర్యవేక్షిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మన జిల్లాలో మాత్రమే ఇటువంటి పర్యవేక్షణ జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా వారందరినీ ఆయన అభినందించారు. కాగా తాను సైతం రాత్రి పూట గురుకుల విద్యాలయాలు, విద్యార్థుల వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేస్తున్నానన్నారు. అంతేకాకుండా ఇటీవల సబ్బవరంలో 6గురు విద్యార్థుల ఇళ్లకు రాత్రిపూట తాను వెళ్లి వారు చదువుతున్నదీ, లేనిదీ పరిశీలించడం జరిగిందన్నారు. దేవరాపల్లి మండలంలోని డా. బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల విద్యాలయంతో పాటు బీసీ వసతి గృహాన్ని ఆయన ఆదివారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. వంద రోజుల విద్యా ప్రణాళిక తప్పనిసరిగా అమలు చేసి తీరాలని వారిని ఆదేశించారు. ప్రతి విద్యార్థిపై ఒత్తిడి తేవండా వారు బాగా చదివే విధంగా వారిని సిద్ధం చెయ్యాలన్నారు. ప్రతీ రోజూ ఉదయం 5 గంటలకు నిద్రలేచి చదివే విధంగా, రాత్రి 10 గంటల వరకు చదివే విధంగా పర్యవేక్షణ చెయ్యాలన్నారు. ఉదయం 8 గంటలకు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు : జిల్లాలో 6 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించానన్నారు. ఆయా కేంద్రాల్లో సీసీ కెమేరాల నిఘాలో పరీక్షలునిర్వహిస్తామన్నారు.




జిల్లాలో 107 పరీక్షా కేంద్రాలున్నాయన్నారు. 407 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 22022 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతిపరీక్షలు రాస్తారన్నారు. మార్చి 17 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మధ్య రోజు తప్పించి రోజు పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పిల్లలు పరీక్ష రాయడానికి ఇబ్బంది లేకుండా అవసరమైన బెంచీలున్న పరీక్షా కేంద్రాల్లో మాత్రమే పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తామని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. జిల్లా కలెక్టరుతో సమావేశం అనంతరం ఎన్ని స్క్వాడ్లు ఏర్పాటు చెయ్యాలనే దానిపైనిర్ణయం తీసుకుంటామన్నారు. పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు పేర్కొన్నారు.



# అనుమానస్పదంగా యువకుడు మృతి

## కేసును ధర్యాప్తు చేస్తున్న పోలీసులు

**(ప్రకాశం పిబ్రవరి 10 అస్త్రంన్యూస్ ):** కురిచేడు మండలం బోదనంపాడు సమీపంలోని పొలాలలో ఓ యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు . మృతుని ప్రక్కనే మోటార్ బైక్ ఉండటంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగిందా లేదా ఇంకెమైన కారణాలు ఉన్నాయా అనే దానిపై పోలీసులు కేసునమోదుచేసి అరా తీస్తున్నారు.మృతుడు బోధనం పాడుకు చెందిన వ్యక్తిగా పోలీసులవిచారణలో తేలింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది

# విద్యాబోధనలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

## జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** విద్యా బోధనలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. ఆదివారం రాత్రి అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని తురువోలు బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మితంగా తనకి చేశారు. ఆ సమయంలో వసతి గృహ నిర్వాణ అధికారి లేకపోవడం, వాచ్మెన్ లేకపోవడంతో ఆయన మండిపడ్డారు. ఆయన వచ్చే సమయానికి విద్యార్థులంతా నిద్రపోతూ ఉండడంతో పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులపై నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్చరించారు. అనంతరం వసర గృహ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో సత శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# 12వ రాష్ట్ర స్థాయి అంతర వెటర్నరి పాలిటెక్నిక్ కళాశాలల క్రీడలు ప్రారంభం..

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా గరివిడి మండలం పశువైద్య కళాశాలలో 12వ రాష్ట్ర స్థాయి అంతర వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు 2025 ఫిబ్రవరి 10న అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డా. జె. వి. రమణ, గౌరవ అతిథులుగా యమ్. యస్.యస్. శర్మ, ఫేకర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డా. వి. సన్యాసిరావు, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. జె. వి. రమణ మాట్లాడుతూ ఈ క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహణకు పశువైద్య కళాశాల యాజమాన్యనికి శుభాకాంక్షలు, కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శ్రీను కు అభినందనలు తెలియజేశారు. యమ్. యస్.యస్. శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమన్నారు. అలాగే విద్యార్థులు జంతువుల పట్ల ఆదరాభిమానాలు కలిగి ఉండాలని సూచించారు. డా. వి. సన్యాసిరావు మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృఢంగా తయారవుతారని అన్నారు. డీన్ డా మక్కెన శ్రీను మాట్లాడుతూ ఈ 12వ రాష్ట్ర స్థాయి అంతర పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించేందుకు గరివిడి పశువైద్య కళాశాలకు అవకాశం కల్పించిన ఉప కులపతి జె. వి. రమణకు, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీడా సాంస్కృతిక పోటీల కన్వీనర్, గరివిడి పశువైద్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలల యాజమాన్యాలకు, ఈ క్రీడలను దిగ్విజయంగా నిర్వహించేందుకు తమ సహాయ సహకారాలు అందిస్తున్న పశువైద్య కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ 12వ అంతర కళాశాల క్రీడా సాంస్కృతిక పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10 వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలైన వెన్నెలవలస, గరివిడి, రామచంద్రాపురం, వి.ఆర్. గూడెం, రాపూరు,




సదుం, పలమనేరు, కొమ్మెమరి,బనవాసి, మడకశిర, కళాశాలల నుండి 104 మంది బాలికలు 136 మంది బాలురు మొత్తం 240 మంది విద్యార్థులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పోటీలలో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, క్యారమ్స్ వంటి క్రీడలతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు 4 రోజుల పాటు జరుగుతాయని అన్నారు. ఈ క్రీడా సాంస్కృతిక పోటీలు 2025 ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 13 వరకు జరగనున్నాయని తెలియజేశారు.

# ఐఫోన్ కేవలం ధనవంతులకే కవితక్క..
# బలహీన వర్గాల ఇంటిలో చైనా ఫోన్ గుర్తుపెట్టుకో

## దొంగే దొంగ అన్న చందంగా కవితమ్మ తీరు

## నేడు జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## సిరిసిల్ల జిల్లా డీసీసీ సెక్రెటరీ బాలసాని శ్రీనివాస్ గౌడ్

**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:** నేడు తీహార్ జైలు జీవితం అనంతరం జగిత్యాల కు వచ్చిన బీఆరెస్ ఎమ్మెల్సీ కవితమ్మ చెప్పిన కాకమ్మ కబుర్లు దొంగే దొంగా దొంగా అన్న చందంగా ఉంది. ఇక విషయంలోకి వెళితే కవితమ్మ మాట్లాడుతూ కేసీఆర్ పాలన ఐ ఫోన్ లా వుండేది రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా వుంది అంటూ చేసిన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను అన్నారు. ఎందుకంటే అత్యంత ఖరీదైన ఐ ఫోన్ కొద్ది మంది ధనవంతుల వద్ద మాత్రమే ఉంటుంది కానీ బడుగు బలహీనవర్గాల ప్రతి ఇంటిలో చైనా ఫోన్ దర్శనమిస్తుంది. అని అన్నారం అలా కేసీఆర్ పాలన ధనవంతుల పాలిట కల్పవృక్షం లా మారింది బడుగు బలహీనవర్గాలకు శాపంగా పరిణమిస్తే



రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ పాలన బడుగు బలహీనవర్గాల పాలిట బంగారు బాతు లా మారితే ధనవంతుల పాలిట పాశుపతాస్త్రం లా పరిణమించింది అనడంలో అతిశయోక్తి లేదు. అన్నారు. కవితమ్మ పోలిక కూడా చాలా కాస్టీ నే. లిక్కర్ కుంభకోణంలో ఈడీ స్వాధీనం చేసుకున్న నెయ్యి డబ్బాల గుట్టు రట్టు చేసిన 14 ఐ ఫోన్ లు గుర్తొస్తున్నాయి. అని తెలిపారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ ల లెక్కలను రేవంత్ రెడ్డి కుల గణన లో తక్కువ చేసి చూపారు అంటున్న కవితమ్మ సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు పదేళ్లు ఫార్మ్ హౌస్ లో ఎందుకు పాతిపెట్టారో చెప్పాలి. 52%వున్న బీసీ లకు 33% వున్న బీసీ రిజర్వేషన్స్ ను 18% కు ఎందుకు తగ్గించారో చెప్పాలి మేడమ్. అని ప్రశ్నించారు. లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారు అంటున్న కవితమ్మ కుల గణన లెక్కలు పెట్టడం అంటే తీహార్ జైలు ఊచలు లెక్కించినంత ఈజీ అనుకుంటున్నారా మేడమ్? అని ఎద్దేవా చేశారు. అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇవ్వాలంటున్న కవితమ్మ పదమూడు మాసాల ప్రజా పాలనలో రుణమాఫీ, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు అంకురార్పణ జరిగిన విషయాన్ని మరిచిపోయిన తీరు చూస్తుంటే జైల్లో వేస్తే వున్న మతి పోయింది అన్న చందంగా ఉంది. మద్యం కుంభకోణం తో రెండు ప్రభుత్వాల్ని కూకటి వేళ్లతో పెకిలించిన మకుటం లేని మహారాణి కవితమ్మ డిమాండ్ చేయడం శోచనీయం అన్నారు.

# వెలిగని వీధి దీపాలు ఎల్సి ఇవ్వని విద్యుత్ అధికారులు

## బిల్లులపై ఉన్న సోయి సామాన్య ప్రజలపై లేదని స్థానికుల ఆవేదన

## రైస్ మిల్లర్లకు ఒక న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయం

## రైస్ మిల్లర్లపై ఉన్న సోయి సామాన్య ప్రజలపై లేదని స్థానికుల అవేదన

**అస్త్రం ప్రతినిధి:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ బారెగూడా దరంపల్లి తదితర వార్డుల్లో పంచాయతీ కార్యదర్శి వీధి దీపాల కరెంట్ బుగ్గలు వెలిగించేందుకు ఎల్సి కోరుతూ విద్యుత్ అధికారులకు వినతి పత్రాలు అందజేసినకూడ స్పందించడం లేదని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై విద్యుత్ దీపాలు లేక చీకట్లోనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ప్రజలు వాతున్నారు. డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాలుగా పలు వార్డుల్లో వీధిదీపాలు లేక చీకట్లో అల్లడుతున్నమని సాయంత్రమైతే చాలు చీకట్లో అత్యవసర పరిస్థితుల్లో బైటికి వెళ్లలేని పరిస్థితి దాపురించిందని రైతులు ప్రజలు యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రులకు వెళ్లి తిరిగి నైటల్ బస్సులకు వచ్చేసరికి వీధి దీపాలు వెలుతురు లేక చిమ్మ చీకట్లో పాములు తెల్లు ఎక్కడ కుడుతాయో అని భయాందోళనకు గురౌతున్నారుఅయ్య లైన్మెన్ ఏఈ మేము మా కాలనీల్లో వీధి దీపాలు లేక వెలుతురు లేక చిమ్మ చీకటిలో అత్యవసర పరిస్థితుల్లో బైటికి వెళ్ళలేక పోతున్నమూ మాకు ఒక గంట




ఎల్సి ఇవ్వండి సార్ మేము వీధి దీపాలు స్తంభాలకు కట్టుకుంటామని అని ప్రాధేయ పడుతున్న పేద ప్రజల కష్టాలను చూసి కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారుఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని వార్డుల్లో వీధి దీపాలు ఎర్పాటు చేసేందుకు ఎల్సి ఇవ్వాలని స్థానిక ప్రజలు యువకులు కోరుతున్నారు.

# దేశీయ పసుపు సాగును ప్రోత్సహిస్తాం

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్






**పాడేరు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** గిరిజన రైతులు పండిస్తున్న సాంప్రదాయ దేశీయ పసుపు సాగును ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. డిజిటల్ గ్రీన్ సంస్థ, మిలిండా గేట్స్ ఫౌండేషన్ సౌజన్యంతో సోమ వారం స్థానిక కల్యాణ మండపంలో నిర్వహించిన పసుపు కొనుగోలు దారులు, విక్రయదారులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు వర్క్షాపుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పసుపు సాగులో అల్లూరి సీతారామరాజు జిల్లా 60 శాతం వాటాను ఆక్రమించిందన్నారు. గిరిజన వ్యవసాయ ఉత్పత్తులపై డిల్లీలో చర్చ జరుగుతోందన్నారు. గిరిజన రైతులు సేంద్రీయ పసుపును సాగు చేస్తున్నారని చెప్పారు. పసుపు సాగులో గిరిజన రైతులకు మెళకువలపై అవగాహన కల్పిస్తే మంచి దిగుబడులు సాధిస్తారని పేర్కొన్నారు.కొనుగోలు దారులు గిరిజన రైతులు పంట వేసిన దగ్గర నుండి విక్రయించే వరకు తోడుగా ఉంటే మంచి నాణ్యమైన పసుపు అవసరమైన నిల్వలు కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎక్కువ కర్కుమిన్ ఉన్న పసుపు, తక్కువ కర్కుమిన్ ఉన్న పసుపు పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పసుపు కొనుగోలుపై రైతులతో ఒప్పందాలు చేసుకోవాలని కొనుగోలుదారులకు సూచించారు. అదే విధంగా రైతులకు మంచి గిట్టుబాటు ధరను అందించాలని అన్నారు. గిరిజన రైతులు సంఘాలుగా ఏర్పడి రైతు ఉత్పతిదారుల సంఘాలో చేరాలని స్పష్టం చేసారు.మార్చి 15 నుండి జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులు, రైతుల పెట్టుబడులు, నికర ఆదాయంపై సమగ్రమైన సర్వే నిర్వహిస్తామని చెప్పారు. కొనుగోలు దారులు, విక్రయదారుల సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యాన వన అధికారులు, గ్రామ ఉద్యానవన సహాయకులకు పసుపు సాగుపై గిరిజన రైతులకు తగిన సలహాలు సూచనలు, సస్యరక్షణపై అవగాహనకల్పించాలని చెప్పారు. ఉద్యాన వన శాఖ సంయుక్త సంచాలకులు నెలకు ఒక సారి జిల్లాలో పర్యటించాలని సూచించారు.

### పసుపు రకాలలో గిరిజన రైతుల పసుపు మేటి

**జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ**

జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ పసుపు పంటలో గిరిజన రైతులు సాగు చేస్తున్న పసుపుమేటిని పేర్కొన్నారు. పసుపు పంటను దళారులకు విక్రయించకుండా నేరుగా వాణిజ్య సంస్థలకు విక్రయిస్తే గిట్టుబాటు ధర పొందవచ్చున్నారు. కర్కుమిన్ ఉన్న పసుపును సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. స్పైసెస్ బోర్డు రాయితీపై గిరిజన రైతులకు పసుపు ఉడకబెట్టే యంత్రాలను సరఫరా చేయాలని స్పైసెస్ బోర్డు అధికారులకు సూచించారు. ఆసుపును ఉడకబెట్టి ఆరబెట్టేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పసుపు ఉత్పత్తిలో తగిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే వాణిజ్య సంస్థలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తాయని రైతులకు గిట్టుబాటు ధర అందుతుందన్నారు. పసుపు రైతు ప్రయోజనాలు మార్కెట్ ధరలు, గరిష్ట ధరలపై రైతులు అవగాహన చేసుకోవలని సూచించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ వర్క్షాపులో ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు డా. ఎం.జి. ముని రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.సంద్, జిల్లా సెరీ కల్చర్ అధికారి అప్పారావు, స్పైసెస్ బోర్డు సహాయ సంచాలకులు వి. విజీషా, ఉద్యాన శాస్త్ర వేత్త సి. హెచ్. బిందు, ఇమిర్చా ప్రాజెక్టు మేనేజర్ డా. జ్యోతి, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి. కల్యాణి, వ్యవసాయాధికారులు, ఉద్యానవస అధికారులు, 15కొనుగోలు సంస్థలు, 350 మంది రైతులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణతో పిల్లలకు ఆరోగ్యం

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** పిల్లలు ఆరోగ్య సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించాలని ఎంపీడీవో ఎం.వి. సువర్ణ రాజు అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టరును ఎంఈఓ పడాల్ దాస్ పాఠశాల సిబ్బంది తో కలిసి స్థానిక పిహెచ్సి వైద్యాధికారిని ఈ. పూజ్య మేఘన ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎంపీడీవో సువర్ణ రాజు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్నిపరిరక్షించుకునేందుకు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయించుకోవాలని, తల్లిదండ్రులుశ్రద్ధ చూపాలన్నారు. అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు అందించి నమిలి మింగాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పుష్ప రాజ్ , వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం ముందు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న భక్తులు

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు?????

### రోడ్డు నిర్మాణంలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లు????





అస్త్రంప్రతినిధి :వేములవాడదక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు భక్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారుశివరాత్రికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి అయినా చేపట్టిన రోడ్డు పనులు ఇంకా పూర్తి కాలేదు దీనివల్ల భక్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ సైతం అలసత్వం వహిస్తున్నారని మున్సిపల్ అధికారులు కూడా ఏం పట్టించుకోవడంలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఏది ఏమైనాప్పటికీ ఈ రోడ్డు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానికులు ఇటు భక్తులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని వెంటనే పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

## సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న రాజన్న ఆలయ ఈవో శ్రీ.కె.వినోద్

### హర్షం వ్యక్తం చేస్తున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి భక్తులు

**అస్త్రం ప్రతినిధి వేములవాడ:** శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామి వారికి ఇష్టమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలను సైతం దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలనీలాలు సమర్పించుకొని సేవలో తరించారు.

దీంతో సామాన్య భక్తులకు ధర్మదర్శనంలో లోటుపాట్లు ఇబ్బందులు లేకుండా ఈవో కె.వినోద్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా కృషి చేస్తున్న ఈవో శ్రీ.కె. వినోద్ తీరుపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆలయ అధికారులకు,ఎస్పిఎఫ్ సిబ్బందికి ఈవో పలు సూచనలు చేశారు.





## రెండోరోజు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**మఠంపల్లి, ఫిబ్రవరి 10,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు రెండవ రోజైన సోమవారం కొనసాగినాయి.ఉదయం దేవాలయ అర్చకులచే సుప్రభాత సేవ,మండపారాధన,నిత్య హెూమం,ధ్వాజారోహణం,నవగ్రహ మండపారాధన, నిత్య హెూమం,విష్ణు సహస్ర నామ పారాయణం, విశేషఅలంకరణ,అర్చన గంధంతో అలంకరణ,నీరాజన మంత్ర పుష్పం, తీర్ధ ప్రసాద వినియోగం గావించారు.సాయంత్రం నిత్య హెూమం, బలిహరణ,విష్ణు సహస్ర నామ పారాయణం,నీరాజన మంత్ర పుష్పం,తీర్ధ ప్రసాద వినియోగం గావించారు.చౌటపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణ భ్రమ్మోత్సవం సందర్భంగా గుండెపంగు నాగుల్ మీరాతండ్రి చిన సైదులు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి వారి కళ్యాణానికి రెండు టేకు చౌక్ స్టూల్స్ చేయించి ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో దేవస్థానచైర్మన్ సింగారపు సైదులు, మాజీ జడ్పిటిసి సింగారపు అరుణ, కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, పాలక వర్గం సభ్యులు కంచాల వీరారెడ్డి, ఉబ్బ పెల్లి సైదులు,పుట్టపాకల మల్లేశ్వరి,ఐతగాని శివయ్య, దేవాలయఅర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ జీతాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాము

**అస్త్రం ప్రతినిధి:** కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ఈ రోజు సూపెరడెంట్ వీరరెడ్డీ కి ్వ హాస్పటల్ వర్కర్స్%డ%ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదనీ అన్నారు. పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేకసార్లు అధికారులకు, కాంట్రక్టర్ కు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదనీ విమర్శించారు. హైదరాబాద్ లోని డిఎంఈ కి కూడా పిర్యాదు చేసిన ఇప్పటి వరకు పెండింగ్ జీతాలు ఇవ్వలేదనీ అన్నారు. పెండింగ్ జీతాల కోసం తప్పనిసరి పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని అన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 అండర్ సెక్షన్ 22(1) ప్రకారము తేది:24-02-202రోజు వరకు పిలిచి చర్చలు జరుపగలరని కోరుచున్నాము. చర్చలు జరిపి పెండింగ్ జీతాలు విడుదల చేయకుంటే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్తాం. దానికి పూర్తి బాధ్యత కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపెరడెంట్ మరియు ఏజిల్ సంస్థ యాజమాన్యం అని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, కార్యదర్శి టి. కళావతి, నాయకులు రాజు, నరేష్ మరో 10 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 121 దరఖాస్తుల రాక

### అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు

అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల,: జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 121 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 50, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 12, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి ఆరు, వ్యవసాయ శాఖ, ఉపాధి కల్పనా శాఖలకు 5 చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్ళపల్లి, ముస్తాబాద్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయానికి మూడు, వైద్య కళాశాల, డిఆర్డిఓ, మిషన్ భగీరథ, ఎంపీడీవో కోనరావుపేట, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, ఏడి మైన్స్, జిల్లా వైద్యాధికారి, డిపిఆర్ఈ, ఈవో రాజరాజేశ్వరాలయం వేములవాడ, నీటిపారుదల , జిల్లా ఎస్పీ కార్యాలయం, వేములవాడ మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో గంభీరావుపేట, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట రిజిస్టర్ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి..కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అసమగ్రంగా జరిగిన బీసీ సర్వేను మళ్లీ శాస్త్రీయంగా రీసర్వే చేయడం ఒక్కటే మార్గం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుపొలాస నరేందర్**

**అస్త్రం ప్రతినిధి:వేములవాడ:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా,పటిష్టవంతంగా,సంపూర్ణంగా , శాస్త్రీయంగా జరుగలేధని,ఆధార బాధరగా చేపట్టిన సమగ్ర సర్వే తప్పుల తడకగా మారి గతంలో ఉన్న బీసీ జనాభా 51 శాతం కంటే పెరుగాల్సింది పోగా,ప్రస్తుత సర్వేలో 5 శాతం తగ్గించి,46 శాతం చూపించడం చాల విడ్డూరంగా ఉందని,ఈ రోజు వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన బీసీ నేతల సమావేశం లో జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పూర్తిగా అసమగ్రంగా ఉన్నందున మళ్లీ శాస్త్రీయంగా రీసర్వే చేయడం ఒక్కటే మార్గం అని ప్రభుత్వానికి నరేందర్ సూచన చేశారు.బీసీ బిడ్డల.బలిదానాలవలన,త్యాగాలవలన తెలంగాణ వచ్చిందని అలాంటిది బీసీల జనాభ తగ్గిస్తే రిజర్వేషన్లతో పాటుగా సంక్షేమ కార్యక్రమాలు తగ్గుతాయని నరేందర్ అన్నారు..జిల్లా బీసీ సాధికారిత సంఘం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ గా కందుకూరి రామగౌడ్ నియామకంజిల్లాలో బీసీ సాధికారిత సంఘం కార్యక్రమాలు రూపొందించుటకై కార్యక్రమాల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్ గా తంగేలపెల్లి మండలంకు చెందిన కందుకూరి రామాగౌడ్ ను నియమించడంతో పాటుగా, అలాగే జిల్లాలోనీ అన్ని బీసీ కులాను,బీసీ కమిటీలను సమన్వయ.పరుస్తూ,రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాలు నిర్వహించుటకు గాను జిల్లా స్థాయిలో బీసీ సాధికారిత సంఘం పక్షాన సమన్వయకమీటీని కూడ ఏర్పాటు చేయడం జరిగిందని నరేందర్ అన్నారు.. జిల్లా సమన్వయ కమీటి పోలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్.తీగల శేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి.గుజ్జీ తార జిల్లా మహిళ అధ్యక్షులు.పడిగెల మానస జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్.మెరుగు జల జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి.అంకారపు మహేష్ జిల్లా యువత అధ్యక్షులు.గుజ్జె శివరాం జిల్లా యువత ప్రధాన కార్యదర్శి.తూపుకారి సత్తయ్య పట్టణ అధ్యక్షులు. ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శుల తో పాటుగా వివిధ మండలాల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇట్టి సమన్వయ కమిటీ లో ఉంటారని పొ లాస నరేందర్ తెలిపారు.

# కరీంనగర్ కలెక్టరేట్ వద్ద తీవ్ర ఉధృక్తత

**నామినేషన్ వేయడానికి వాహనాలతో వెళ్లిన మంత్రులు**

**తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సర్దార్ రవీందర్ సింగ్**

**రెండు వర్గాల మధ్య బాహాబాహీ**





**అస్త్రం ప్రతినిధి కరీంనగర్:** ఎమ్మెల్సీ ఎన్నికల చివరి రోజు అభ్యర్థులు నామినేషన్లు వేసే క్రమంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. స్వతంత్ర అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ నామినేషన్ దాఖలు చేసి బయటికి వస్తున్న క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ సమర్పించడానికి పీసీసీ ప్రెసిడెంట్,మంత్రులతో కలిసి కలెక్టర్ కార్యాలయం లోపటికి వాహనాలలో వెళ్లారు. దీనిని గమనించిన సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో రెండు వర్గాల కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ బాహాబాహీ కి దిగారు.పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. నామినేషన్ల ప్రక్రియ యదావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.సామాన్యులకు ఒక న్యాయం అధికార పార్టీ మంత్రులకు మరో న్యాయం అంటూ సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు.ఎన్నికల నియమాలని ఉల్లంఘించిన మంత్రులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుపొందాలని అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సమన్వయంతో మహా శివరాత్రి వేడుకలు విజయవంతం చేయాలి

**ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి**

**ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు జాతర నిర్వహణ**

**భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల పై ఎస్పీతో కలెక్టర్ కలిసి సమీక్ష సమావేశం**





**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి జాతర వేడుకలు విజయవంతం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో, ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్ ,సి.సి.టీ.వి.ల ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మహా శివరాత్రి జాతర వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఫోన్ సిగ్నల్స్ సమస్య దృష్టిలో ఆపరేటర్లతో చర్చించి తాత్కాలిక టవర్ల ఏర్పాటు చేయాలని అన్నారు.వివిధ డిపోల నుంచి మొత్తం 857 బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. 20 లక్షల లీటర్ల నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. 500 మంది పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పేర్కొన్నారు. 8 అగ్నిమాపక వాహనాలు, ఇప్పటికే 260 సీసీ కెమెరాలు ఉండగా మరో 180 కెమెరాలు అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. 24 మంది గజ ఈత గాళ్లు సేవలు అందిస్తారని అధికారులు వివరించారు. 3 లక్షల లడ్డులు, ప్రసాదం సిద్ధంగా పెట్టనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు. జాతర సందర్భంగా గుడి చెరువు ప్రాంతంలో భక్తులకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు.పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జాతర విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి, ముఖ్య అతిథులకు వసతి సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పందిరి దగ్గర అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, త్రాగు నీటి సరఫరా ఉండాలని అన్నారు. తిప్పాపూర్ చౌరస్తా దగ్గర సాయంత్రం ఉండే మార్కెట్ జాతర సమయంలో ఉండకుండా ముందస్తు సమాచారం సంబంధిత వ్యాపారులకు అందజేయాలని ఎస్పి మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట పొలాలను సందర్శించిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు



అస్త్రం ప్రతినిధి ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన వివిధ రైతుల సాగు చేస్తున్న వరి మరియు మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించిన జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కరీంనగర్ శాస్త్రవేత్తలు రైతులకు తగు సూచనలు చేశారు.ఈ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతు జిల్లాలో వరి పైరు దుబ్బు చేసే దశ నుండి చిరు పొట్ట దశలో ఉంది. జిల్లా వ్యాప్తంగా సాగు చేస్తున్న వరి పంటలో కాండం తొలిచే పురుగు ఆశిస్తుందని తెలియజేశారు. యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నది. కావున వరి పంటలో ఆశించే కాండం తొలిచే పురుగు నివారణ చర్యలను సూచించారు.కాండం తొలిచే పురుగు : ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచే పురుగు (మొవ్వ చనిపోయే దశ) ఎక్కువగా నష్టపరుస్తుందని గమనించడమైనది.లి పురుగు ఉధృతిని గమనించడానికి దీపపు ఎర, సోలార్ దీపపు ఎర లేదా లింగాకర్షక బుట్టలను అమర్చుకొని రెక్కల పురుగులపై నిఘా పెట్టాలి.ఎకరాకు 3 లింగాకర్షక బుట్టలను పెట్టి అందులో వారానికి బుట్టకు 25-30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలను చేపట్టాలి. ముఖ్యంగా పురుగు నివారణకు సిఫారసు చేయబడని ఇతర 10జి లేదా సేంద్రియ గుళికలను యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతు సోదరులు గమనించాలి.గత 2-3 సంవత్సరాల నుండి యాసంగిలో ఈ పురుగు పిలక దశలో ఆశించి ఎక్కువగా నష్టపరుస్తుంది. కనుక నాటు వేసిన 15-20 రోజుల తర్వాత ఎకరానికి కార్టాప్ హైడ్రాక్లోరైడ్ 4జి 8 కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3సిజి 10 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 4 కిలోలు బురద పదునులో వేయాలి. అలాగే అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలి. తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్ 1.5 మి. లీ. లేదా టేబుకోనజోల్‌ం ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 0.4 గ్రాముల మందిని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే మొక్క జొన్న పంటలో ఆశిస్తున్న కత్తెర పురుగు నివారణకు క్లోరంత్రనిలిప్రోల్ 0.3 మి. లీ. మందుని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె.మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా.ఎం. రాజేంద్ర ప్రసాద్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారిణి కుమారి లలిత మరియు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి..

**కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి..**

**లినిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..లి**

**ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యం**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**అస్త్రం ప్రతినిధి:కరీంనగర్:** ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని పేర్కొన్నారు. ఒక్క ఏడాదిలో ఏ రాష్ట్రంలోనూ ఇలా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవు అని తెలిపారు. కమిట్మెంట్ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించేందుకు పట్టభద్రులు కంకణబద్ధులై ఉన్నారని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

అస్త్రం
ప్రజల





## స్తంభంపల్లి బ్రిడ్జి పూర్తి నిర్మాణానికి మోక్షం ఎప్పుడు

### మండల సిపిఎం పార్టీ డిమాండ్.

బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,10): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంభం పల్లి గ్రామ సమీపాన చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రభుత్వాల అలసత్వాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నరు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లకు సరైన సమయంలో బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్టర్లు ఇప్పుడున్న పరిస్థితులలో ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవరిస్తూ త్వరతగితన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పత్రిక ముఖంగా బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## వాలీబాల్ కిట్ ను పంపిణీ చేసిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వోల్లాల వెంకటేష్ గౌడ్..



అస్త్రం ప్రతినిధి:ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో యువకులకు సోమవారం రోజున మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వోల్లాల వెంకటేష్ గౌడ్ వాలీబాల్ కిట్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడలలో మానసికోల్లసాన్ని ఇస్తాయని క్రీడలతోపాటు చదువులో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు



**అస్త్రం ప్రతినిది;** ముస్తాబాద్ మండలం నామాపూర్ తండా మొర్రాపూర్ సేవాలాల్ తండా. గ్రామాలలో నాటు సారా తయారు చేస్తున్న స్థావరాల పై ఎక్సైజ్ సీఐ మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాటు సారా తయారు చేస్తున్న గృహాలపై ఆకస్మిక తనిఖీలు, దాడులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ డి టి ఎఫ్ ఎస్ ఐ శైలజ ఎస్సై ప్రణీత్ మాట్లాడుతూ.. నాటు సారాకు సంబంధించిన ముడిసరుకు, లీటర్ల నాటు సారా, కేజీల నల్ల బెల్లం, కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని గ్రామాలకు చెందిన లపై కేసు నమోదు చేసి నాటు సారాకు సంబంధించిన ముడి సరుకుతో పాటు తయారుచేసిన 300 లీటర్ల లిక్విడ్ ధ్వంసం చేశామన్నారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అట్టి వ్యక్తులను తాసిల్దార్ సురేష్ ఎదుట బైండోవర్ చేశారు. చట్ట విరుద్ధంగా నాటు సారా తయారు చేయడం, అమ్మడం అందుకు సంబంధించిన ముడిసరుకు నిలువ ఉంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ ప్రణీత్, ఎక్సైజ్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమిప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుంది

### సియంఆర్ ఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర




**(కనిగిరి పిబ్రవరి10 అస్త్రంన్యూస్ ):** కూటమి ప్రభుత్వం ప్రజలఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని కనిగిరి శ్యాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో ముఖ్యమంత్రి సహాయనిధుల చెక్కులను ఆయన చెక్లబ్దిదారులకు అందజేసారు.ఇటీవల ఆరోగ్యం సరిగాలేక పలు ప్రైవేటు హాస్పిటల్స్ లో చికిత్స పొందినవారు కొందరు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తుచేసుకోగా వారిలో లో 8 మంది లబ్దిదారులకు గాను 13,81,500 చెక్కులు రాగా వారికీ అందజేసారు.ఈకార్యక్రమంలో లబ్దిదారులు, వారి బంధువులు, నాయకులు పాల్గొన్నరు

# భవిష్యత్తు కోసం బాలల పాట్లు

### చదువుకునేందుకు రెండు కిలోమీటర్లు నడక

### నేతల హామీలు నీటి మూటలు

### ఎప్పటికీ మారెనో గిరిజనుల తలరాతలు



**అనంతగిరి అస్త్రం ప్రతినిధి :**ప్రతి తల్లి తండ్రి తమ పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారు. తమ కష్టాలను సైతం పట్టించుకోకుండా రెక్కలను ముక్కలను చేసి పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారు. పిల్లలు తమలా కాకుండా భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలంటే చదువుకొని తమ తమ భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకుంటారని భావించి పిల్లల చదువు కోసం ప్రతి తల్లి తండ్రి అహర్నిశలు తాపత్రయపడుతున్నారు. మైదాన ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు అందుబాటులో ఉండడం తల్లితండ్రుల ఆశయ సాధనకు దోహదపడుతుంటాయి. కానీ గిరిజన ప్రాంతాల్లో తల్లితండ్రుల ఆశయం నెరవేర్చుకోవాలనుకున్న పిల్లలు సైతం తమ భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు అష్ట కష్టాలు పడాల్సిన దుస్థితి నేటికీ కొనసాగుతుందంటే ఆశ్చర్యపోక తప్పదు. గిరిజన సంక్షేమమే మా ధ్యేయం గిరిజనాభివృద్ధి మా లక్ష్యం అంటూ నేతలు అధికారులు ప్రభుత్వాలు ఇస్తున్న హామీలు ప్రకటనలు తామరాకు మీద నీటి బిందువుల మారుతున్నాయి అనడానికి నిదర్శనాలు ఎన్నో. అల్లూరి సీతారామరాజు జిల్లా లో చోటు చేసుకున్న సంఘటనలకు సంబంధించి వివరాలుగా ఉన్నాయి.అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట గ్రామ పంచాయతీ వాజంగి గ్రామం నూకల గిరిజన చిన్నారులు తమ భవిష్యత్తు తీర్చిదిద్దుకునేందుకు చదువుకునేందుకు తమ గ్రామం నుండి మల్లంపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలకు రెండు కిలోమీటర్లు కాలినడకన నడిచి వెళుతున్నారు. అందుబాటులో పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న పార్లు వర్ణానతీతం. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు కాలిబాట గుండా నడిచి వెళ్లక తప్పడం లేదు ఎప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి రహదారి సౌకర్యంతో పాటు పాఠశాలను ఏర్పాటు చేయాలని ఈ గ్రామస్తులు కోరుతున్నారు.

# రహదారి ఆక్రమణలు నిలిపివేయాలి





### పంచాయతీ సర్పంచ్ కొర్ర సింహాద్రి

**అనంతగిరి అస్త్రం ప్రతినిధి :** రహదారులు ఆక్రమించడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలని సర్పంచ్ కోర్ర సింహాద్రి సోమవారం ఆయన విలేకరులు తెలిపిన వివరాలు ఇలా అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలంలోని ఎగువశోభ పంచాయతీ పరిధిలోగలగాటుగుడా,పొర్ణపోదొర్, బ్రిడ్జిగుడా గ్రామస్తులు అనతి కాలం నుంచి రాకపోకలు సాగిస్తున్న అనంతగిరి తహసిల్దార్ ఆఫీస్ వైపు నుంచి యూనియన్ బ్యాంకు వెనకవైపు నుంచి అనుకుని ఎగువ శోభ గ్రామానికి ప్రయాణించే రహదారిలో నిర్మిస్తున్న గృహాలు రోడ్డుకి ఆనుకొని ఉండటంతో వెంటనే సరిహద్దును తొలగించాలని సోమవారం మండల తాసిల్దార్ మాణిక్యం కు సర్పంచ్ సింహాద్రి తోపాటు పలువురు గ్రామస్తులువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాము పూర్వకాలం నుంచి నిత్యవసర సరుకులు కొనుగోలుకు, దినుసులు క్రయవిక్రయాలకు, ఐసిడిఎస్, తాహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలకు, బ్యాంకు వ్యవహారాలకు నిత్యం ఈ రహదారిని ఉపయోగిస్తున్నామని రహదారిని ఆక్రమించి గృహాలు నిర్మించడం తగదని గ్రామస్తులు తాహసిల్దార్, సంబంధిత విఆర్ఓలకు వినతి పత్రం ద్వారా విన్నవించారు. తక్షణమే తాహసిల్దార్ స్పందించి రోడ్డు ఆక్రమణ కాకుండా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎగువశోభ సర్పంచ్ కొర్ర సింహాద్రి, పెస కమిటీ ప్రెసిడెంట్ పాంగి శాంతి రావు, దిగువశోభ పెష అధ్యక్షులు పొట్టంగి రాజు, పెస కార్యదర్శి సాగర అనిల్, బిసుపురం పైసా అధ్యక్షులు గురుమూర్తి, దిగువ సోభ వార్డు మెంబర్ పి చిన్నయ్య గ్రామస్తులు పాల్గొన్నారు. రోడ్డు సరిహద్దు ఆక్రమణలు చేస్తే చర్యలు తీసుకుంటామనివీఆర్వో రాజేశ్వరి తెలిపారు.ఎగువ శుభ పంచాయితీ మూడు గ్రామాల ప్రజలు ఇచ్చిన వినతిపత్రంపై స్పందించిన విఆర్ఓ వెంటనే ప్రదేశానికి సందర్శించి రోడ్డు సరిహద్దులకు ఆక్రమణలు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని, అటువంటి చర్యలను సహకరించి ఇది లేదని తెలిపారు. బ్రిడ్జిగూడ, ఘాట్ గూడ,పొర్ణపొదోర్ గ్రామస్తులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు.



## హౌసింగ్ లబ్ధిదారుల సర్వే వేగవంతం చేయాలి: ఎంపీడీఓ,ఏ వి వి కుమార్

**అనంతగిరి, అస్త్రం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో గల గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ ఏ వి వి కుమార్ కార్యాలయం లోసోమవారం సమావేశం ఏర్పాటుచెసారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మిస్సింగ్ సిటిజెన్ మ్యాపింగ్, మిస్సింగ్ ఎంప్లాయ్ మ్యాపింగ్ మరియు నాన్ రెసిడెన్ట్ ఏపీ సర్వేలను ఈ నెల 15 లోపు అన్ని గ్రామ సచివాలయంలో సర్వే పూర్తి చేయాలి ఏదైనా కారణం చేత పెండింగ్ ఉంటే వాటికి తగు సమాచారం ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని,హౌస్ హెూల్డ్ జియో కోఆర్డినేషన్ కూడా ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని,ప్రభుత్వ ప్రాధాన్యత పనులైన పీఎం జన్మన్ హౌసింగ్, పీఎం ఏ ఏ వై హౌసింగ్ మరియు ఎన్టీఆర్ హౌసింగ్ సర్వే పనులను సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారి ద్వారా తక్షణమే లబ్ధిదారుల వద్దకు వెళ్లి సర్వేను పూర్తి చేయవలసిందిగాసూచించడమైనది.గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అందరూ కూడా ప్రతిరోజు సమయపాలన ఆన్లైన్ విధానంలో హాజరు ఇన్ టైం మరియు అవుట్ టైం అటెండెన్స్ తప్పనిసరిగా వేయవలెను ఎవరైనా సమయానికి హాజరు వెయ్యనట్లయితే సంబంధిత సచివాలయ డి డి ఓ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డి డి ఓ కార్యదర్శిలపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జెఇ నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఆసక్తిగా ప్రధాన మంత్రి పరీక్షా పే చర్చా కార్యక్రమం: విద్యాశాఖ అధికారులు యర్రగొండపాలెం

అస్త్రం న్యూస్ :- మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో ప్రధానమంత్రి “పరీక్షా పే చర్చా “కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా తిలకించారనీ , మంచి విషయాలు నమోదు చేసుకున్నారనీ యంఇఓ ఆంజనేయులు తెలిపారు.జి హెచ్ యస్ , ఎ పి టి డబ్ల్యు ఆర్ యస్ %డ% నలంద పాఠశాలలలో కార్యక్రమాలలో పాల్గొన్న యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరీక్షలంటే భయపడకుండా ఉండాలనీ , చక్కని ప్రణాళిక అవసరమనీ ,తెలిపారు. ఇప్పటి వరకు రాసిన పరీక్షలు మననం చేసుకోవడం మంచిదని అన్నారు.యంఇఓ 2 మల్లూ నాయక్ మాట్లాడుతూ పరీక్షలకోసం నిద్రలు మానుకుని చదువాల్సిన పనిలేదనీ , ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే మంచి విజయాలు సాధించవచ్చునీ క్రమశిక్షణతో అవగాహన తో చదవాలనీ పిలుపునిచ్చారు.గౌరవ భారత ప్రధానీ మోడీ చక్కగా విద్యార్థులకు పరీక్షలంటే భయం లేకుండా వుండేటట్లు మార్గనిర్దేశం చేశారనీ యంఇఓ ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుపదోతరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు ఈ రోజు నుండి ప్రశాంతవాతావరణంలో ప్రారంభమైనట్లు , 20.2.25 వరకు జరుగుతాయి.ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చర్యలు తీసుకున్నట్లు యంఇఓ లు తెలిపారు.అన్నిపాఠశాలలో డీ వార్మింగ్ మాత్రలు పంపిణీ చేసినట్లు యంఇఓలు తెలిపారు.యంపిపియస్ యర్రగొండపాలెం యస్ పాఠశాలలో డీ వార్మింగ్ మాత్రల పంపిణీ హెచ్ యం శ్రీమతి లక్ష్మీ ఆధ్వర్యంలో పాల్గొన్న యంఇఓ నులిపురుగుల గురించి విద్యార్థులతో చర్చా గోష్టి ద్వారా అవగాహన కల్పించారు.చేతుల పరిశుభ్రత జాగ్రత్త గురించి వీడియో ప్రదర్శనా కార్యక్రమంలో అవగాహన కల్పించారు.అన్ని పాఠశాలల్లో నులి పురుగుల మాత్రల పంపిణీ ,తగు జాగ్రత్తలు చక్కగా నిర్వహించారనీ యంఇఓ ఆంజనేయులుగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు తో పాటు హెచ్ఎంలు రమాదేవి, పద్మజ, సురేష్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు చక్కగా కార్యక్రమాలు నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు0